క్లుప్తంగా

నేడు అభివృద్ధి పనులు ప్రారంభం

చీరాల టౌన్: ఈపురుపాలెం పంచాయతీలోని బోయినవారిపాలెంలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్‌ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌ చేతుల మీదుగా ప్రారంభిస్తారని ఎమ్మెల్యే కార్యాలయం ప్రతినిధులు తెలిపారు. బోయినావరిపాలెంలో రూ.43 లక్షలతో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం, రూ.10 లక్షలతో ఏర్పాటు చేసిన సిమెంట్‌ రోడ్లను ప్రారంభోత్సవం చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే కరణం, వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌ హాజరవుతారని అధికసంఖ్యలో వైఎస్సార్‌సీపీ పార్టీ నాయకులు పాల్గొనాలని సూచించారు.

పోలీసుల అదుపులో గ్రానైట్‌ లారీలు



గ్రానైట్‌ లారీలు

బల్లికురవ: పర్మిట్‌ లేకుండా అక్రమంగా తరలిస్తున్న గ్రానైట్‌ మీటరు, ముడిరాళ్ల లారీలను మంగళవారం అర్ధరాత్రి సంతమాగులూరు సీఐ కె. నరసింహారావు అదుపులోకి తీసుకున్నారు. బల్లికురవ, ఈర్లకొండ నుంచి మల్లాయపాలెం, స్థానిక నాలుగు రోడ్ల కూడలి మీదుగా పర్మిట్‌ లేకుండా అక్రమంగా తరలిస్తున్న 5 లారీలను తనిఖీతో స్థానిక పోలీస్‌ స్టేషన్‌కు తరలించారు. ఒంగోలు విజిలెన్‌ అధికారులకు సమాచారం ఇచ్చారు.

బాలిక నుంచి నగదు వసూలు?

మార్టూరు: ఓ బాలిక నుంచి అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు సుమారు 3 లక్షల రూపాయలు విడతల వారీగా వసూళ్లు చేసిన ఘటన మండలంలోని వలపర్ల గ్రామంలో బుధవారం వెలుగు చూసింది. విశ్వసనీయ సమాచారం మేరకు.. 13 సంవత్సరాల బాలికను అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువతులు, మాయ మాటలతో మోసగిస్తూ గత మూడు నెలల కాలంలో 3 లక్షల రూపాయలకు పైగా ఇంటి నుంచి పలు దఫాలుగా తెప్పించి వాడుకున్నట్లు తెలిసింది. ఇంట్లో నగదు అపహరణకు గురౌతున్న విషయం తెలిసిన తల్లిదండ్రులు, కుమార్తెను అడగ్గా అసలు విషయం వెలుగు చూసింది. వెంటనే పోలీస్‌ స్టేషన్‌కు వెళ్ళే క్రమంలో అంతా స్థానికులే కావడంతో పెద్ద మనుషుల మధ్య రాజీ కుదిర్చినట్లు సమాచారం.

‘ఆమె’ చేతుల్లో తీర్పు



ఓ ప్రభుత్వ కార్యక్రమంలో మహిళా ఓటర్లు (ఫైల్‌)

- నియోజకర్గంలో మహిళా ఓటర్లే అధికం
- పురుషుల కంటే 4911 మంది ఎక్కువ
- ఓటర్ల తుది జాబితా సిద్ధం

చీరాల టౌన్: చైతన్యానికి, చేనేత రంగం, వస్త్ర వ్యాపారానికి చినబొంబాయిగా పేరొందిన చీరాలకు ఒక ప్రత్యేక ఉంది. కొద్ది రోజుల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థి గెలుపును నిర్ధారించేది మహిళా ఓటర్లే. 2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘం ఓటర్ల తుది జాబితాను విడుదల చేసింది. చీరాల నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 1,98,643 మంది ఓటర్లున్నారు. వీరిలో పురుషులు 96,856, మహిళా ఓటర్లు 1,01,767 మంది ఉన్నారు. పురుష ఓటర్లు కంటే మహిళా ఓటర్లు 4911 అధికంగా ఉండటం గమనార్హం. దీంతో ఈ దఫా అభ్యర్థి గెలుపునకు వారే కీలకంగా మారనున్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి మహిళల అభివృద్ధి, ఆర్థికాభివృద్ధికి గొప్ప పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారు. అమ్మఒడి, విద్యాదీవెన, ఆసరా, చేయూత, వసతి దీవెన, డ్వాక్రా రుణమాఫీ, ఆర్థిక రుణాల పెంపుదల చేసి మహిళా పక్షపాతిగా నిలిచారు. గత ప్రభుత్వం మహిళలను కేవలం ఓటు బ్యాంకుగా వినియోగించారే కానీ ఒక్క పథకం కూడా మహిళల సంక్షేమానికి కృషి చేయలేదు. కానీ మహిళల అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చిన వైఎస్సార్‌ సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు అంతా సిద్ధంగా ఉన్నారు. చీరాల పురపాలక సంఘం, చీరాల రూరల్‌ మండలం, వేటపాలెం మండలాలున్నాయి. పురపాలక సంఘంలో 33 వార్డులు, చీరాల రూరల్‌ మండలంలో 15 గ్రామ పంచాయతీలు, వేటపాలెం మండలంలో 9 గ్రామ పంచాయతీలున్నాయి. వీటిలో మేజర్‌ గ్రామ పంచాయతీలుగా చీరాల మండలంలో ఈపూరుపాలెం, వాడరేవు, గవినివారిపాలెం, దేవాంగపురి, వేటపాలెం మండలంలో వేటపాలెం, కొత్తపేట, దేశాయిపేట పంచాయతీలున్నాయి.

నియోజకవర్గంలోని పోలింగ్‌ కేంద్రాలు	218
మొత్తం ఓటర్లు	1,98,643
పురుషులు	96,856
స్త్రీలు	1,01,767
థర్డ్‌ జండర్‌	20
చీరాల మున్సిపాలిటీ ఓటర్లు	68,330
పురుషులు	32,978
స్త్రీలు	35,352
చీరాల మండలంలోని గ్రామాల్లోని ఓటర్లు	69,102
పురుషులు	33,969
స్త్రీలు	35,119
వేటపాలెం మండలంలోని ఓటర్లు	61,211
పురుషులు	29,909
స్త్రీలు	31,296
మొత్తం పోలింగ్‌ కేంద్రాలు	218
మున్సిపాలిటీలో	67
చీరాల మండలంలోని 15 పంచాయితీలకు	82
వేటపాలెంలోని 9 పంచాయతీలకు	69

ఉత్సాహంగా ఆడుదాం...ఆంధ్ర



కారంచేడులో క్రీడల జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న కృష్ణమోహన్‌



చీరాల : సీనియర్‌ వాలీబాల్‌ జట్లను అభినందిస్తున్న ఎంపీడీఓ, కమిషనర్‌

కారంచేడు: యువ క్రీడా కారులను ఉత్సహపరిచేలా ఆడుదాం.. ఆంధ్ర నిర్వహించడం స్ఫూర్తిదాయకమని వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్టీ పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్‌ అన్నారు. బుధవారం కారంచేడు డాక్టర్‌ దగ్గుబాటి రామానాయుడు స్టేడియంలో నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికితీయడానికి ఈ క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. మహిళలు, పురుషుల విభాగాల్లో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్‌, షటిల్‌ బాల్‌ బ్యాడ్మింటన్‌ పోటీలు నిర్వహించారు. పర్చూరు ఎంపీడీఓ ప్రద్యుమ్నకుమార్‌, తహసీల్దారు సంధ్యశ్రీ, కారంచేడు ఎంపీడీఓ పి. లక్ష్మీనారాయణ, ఈఓపీఆర్డీ ఆర్‌ రమేష్‌బాబు, ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, మండల పార్టీ కన్వీనర్లు దండా చౌదరిబాబు, నాగేశ్వర రెడ్డి, యార్లగడ్డ శ్రీకాంత్‌, యార్లగడ్డ పాపారావు, దగ్గుబాటి రామకృష్ణ, గాదె సురేష్‌, తోకల కృష్ణ మోహన్‌, ఎంఈఓలు సత్యన్నారాయణ, ఎం వెంకటేశ్వర్లు, పీఈటీలు పాల్గొన్నారు.

చీరాల టౌన్ : గ్రామీణ ప్రాంతాల్లో నుంచి క్రీడాకారులను వెలికితీసేందుకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని చీరాల ఆర్డీవో పి.సరోజిని రెడ్డి అన్నారు. బుధవారం నియోజకవర్గ స్థాయి క్రీడలను ప్రారంభించారు. గురువారంతో పోటీలు ముగుస్తాయని ఎంపీడీవో నేతాజీ తెలిపారు. ఎంపీడీవో కె.నేతాజీ, మున్సిపల్‌ కమిషనర్‌ రామచంద్రారెడ్డి, పీఈటీలు, పంచాయతీల సెక్రటరీలు, సచివాలయాల వెల్ఫేర్‌ అసిస్టెంట్లు, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం



విద్యార్థినిలకు బహుమతులు అందిస్తున్న హెచ్‌ఎం దుర్గాప్రసాద్‌



చీరాల విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం



బల్లికురవ: బాల్యవివాహాల నిర్మూలన పోస్టర్‌ ఆవిష్కరణ

వేటపాలెం: స్థానిక రైల్వే స్టేషన్‌ రోడ్డులోగల జిల్లా పరిషత్‌ బాలికోన్నత పాఠశాలలో ఐసీడీఎస్‌ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. నేటి సమాజం ఆడపిల్లల పాత్రపై డిబేట్‌ నిర్వహించారు. హెచ్‌ఎం పి. దుర్గాప్రసాద్‌ మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని రంగాల్లో పురుషులతో పాటు మహిళలు రాణిస్తున్నారని గుర్తుచేశారు. గుడ్‌ టచ్‌, బ్యాడ్‌టచ్‌, బాల్య వివాహాలు, వివక్ష, అక్రమ రవాణా, ఆఘాయిత్యాల గురించి విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఏసీడీపీఓ ఎం. సుచిత్ర, సూపర్‌ వైజర్‌ పుష్పవల్లి, లీలావతి, కె. ప్రసన్న కుమారి పాల్గొన్నారు.

చీరాల అర్బన్‌: ఆడపిల్లల సాధికారతకు విద్య మూలస్తంభమని ఏరియా హాస్పిటల్‌ వైద్యులు షణ్ముఖి, శిరీషలు పేర్కొన్నారు. బుధవారం పేరాలలోని ఆంధ్రరత్న మున్సిపల్‌ హైస్కూల్‌లో బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హెచ్‌ఎం బి.సాల్మన్‌రాజు, పవని భానుచంద్రమూరి ప్రసన్నకుమారి, సుశీల, వి విజయలక్ష్మి పాల్గొన్నారు. దేవాంగపురిలోని శంకరయ్య మండల ప్రైమరీ పాఠశాలలో హెచ్‌ఎం బి.సుభాషిణి అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు వి.నీలిమ, కె.శివకుమారి, జి.ఉమాదేవి, ఎం.రత్న మాణిక్యం, జెడ్‌.అనూరాధ, ఎస్‌. లక్ష్మి పాల్గొన్నారు.

చినగంజాం: మున్నం వారి ప్రాథమిక పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవం, అంతర్జాతీయ విద్యా దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాలలో బాలికలకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి మాట్లాడుతూ బాలికలు మంచిగా చదువుకోవాలని, అన్ని రంగాల్లో బాలురతో పాటు సమానంగా రాణించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయిని హిమవంతేశ్వరి మాట్లాడుతూ దుర్గాభాయ్‌ దేశ్‌ముఖ్‌, సరోజిని నాయుడు, ఇందిరాగాంధీ, మదర్‌ థెరిస్సా, రాణి రుద్రమదేవి, ఝాన్సీలక్ష్మీభాయి, సావిత్రి భాయి పూలే మొదలగు వారి స్ఫూర్తితో బాలికలు ఉన్నత శిఖరాలకు ఎదిగి తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని పిల్లలకు తెలియజేశారు. ఉపాధ్యాయులు చంద్రశేఖర్‌, నాగమల్లేశ్వర రావు మాట్లాడుతూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలియజేశారు. అనంతరం చిత్రలేఖనంలో గెలుపొందిన బాలికలకు బహుమతులను అందజేసి మిఠాయిలు పంచి పెట్టారు.

బల్లికురవ: బాలికల చదువు ఇంటికే క్రీర్తి ప్రతిష్ఠలు తెస్తుందని జీవితంలో స్థిరపడే వరకు వివాహాలు చేసుకోవద్దని ఎంఈవో 1 వస్రం నాయక్‌ అన్నారు. బుధవారం బల్లికురవలో ఐసీడీఎస్‌, ఎంవీ ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఐసీడీఎస్‌ సీడీపీవో దాసరి సుధ, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ, ఈవోర్డీ దాసరి సుమతి, ఎంవీ ఫౌండేషన్‌ డైరెక్టర్‌ భాస్కరావు, కోఆర్డినేటర్‌ పి. హరిహరెడ్డి పాల్గొన్నారు.

అద్దంకి రూరల్‌: ఆడపిల్లలు సామాజిక అవగాహన కలిగి ఉండి విద్య, వైద్య రంగాల్లో చురుకుగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ డీఎం అండ్‌ హెచ్‌వో ఎస్‌. విజయలక్ష్మి అన్నారు. చక్రాయపాలెం జిల్లాపరిషత్‌ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం కేవీ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో వ్యాసరచన వక్తృత్వం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.

వ్యాసరచన పోటీల్లో తృతీయ స్థానం సాధించిన యశస్వినికి రూ. 2 వేల నగదు బహుమతి అందించారు. ప్రకాశం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో హెచ్‌ఎం కటకం శ్రీనివాసరావు, అద్దంకిలోని కేఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్‌ మోహన్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. సీహెచ్‌ భారతి, పీవీ హేమలత, షర్మిలారాణి, సీహెచ్‌ అనిత, హనుమంతరాజు, డి. అశోక్‌ పాల్గొన్నారు.

కారంచేడు: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని కొడవలివారిపాలెం స్కూల్‌ కాంప్లెక్స్‌ చైర్మన్‌ ఎ. ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం కొడవలివారిపాలెం ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ బాలికా దినోత్సవంలో మాట్లాడారు. ప్రభుత్వం బాలికా నిర్మూలనా వ్యతిరేక చట్టాలు అనేకం ప్రవేశపెట్టినా ప్రజలు వాటిని పట్టించుకోవడం లేదన్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో బాలికలకు వివాహ వయస్సు రాకుండానే వివాహాలు చేస్తున్నారన్నారు. పోటీలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. ఉపాధ్యాయులు పి. బాబు, కె. బాబ్జి, ఎస్‌. వీరమస్తాన్‌, వై. శ్రీకృష్ణ, బి. శ్రీనివాసరావు, కె.రాజు, సీహెచ్‌ తిమోతి, పి. భానుప్రియ, కె. కోటయ్య, రాజేశ్వరి, శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు. కుంకలమర్రు మెయిన్‌ పాఠశాలలో హెచ్‌ఎం పావులూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ బాలికా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. బాల్య వివాహాలతో పాటు, లింగ నిర్ధారణ పరీక్షల నిరోధక చట్టం, వరకట్న నిషేధ చట్టం, పోక్సో చట్టం, గృహ హింస చట్టం, నిర్భయ చట్టం, హిందూ వారసత్వ చట్టం, బాలల న్యాయపోషణ, సంరక్షణ చట్టం, మహిళలపై అసభ్య ప్రవర్తన నిరోధక చట్టం, ర్యాగింగ్‌ నిషేధ చట్టం వంటి అనేక చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. విజేతలకు బహుమతులు అందించారు.

బస్సును ఢీకొన్న బైక్‌.. ఇద్దరికి గాయాలు



గాయపడిన షేక్‌ వలి

మార్టూరు: ఎదురుగా వస్తున్న స్కూలు బస్సును బైకు ఢీ కొట్టిన ప్రమాదంలో ఇద్దరు యువకులు గాయపడిన సంఘటన జాతీయ రహదారిపై జొన్నతాళి సమీపంలో బుధవారం జరిగింది. పర్చూరుకు చెందిన షేక్‌ బాజీ, షేక్‌ వలి అనే యువకులు ద్విచక్ర వాహనంపై జొన్నతాళి వైపు నుంచి సర్వీసు రోడ్డులో మార్టూరు వస్తున్నారు. ఈ క్రమంలో వీరి బైకు అదుపు తప్పి ఎదురుగా వస్తున్న మార్టూరుకు చెందిన ఓ ప్రైవేటు పాఠశాల బస్సును ఢీ కొట్టింది. ప్రమాదంలో వలి తలకు తీవ్ర గాయం కాగా, బాజీకి స్వల్పగాయాలు కావడంతో స్థానికులు మార్టూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇద్దరినీ గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఘర్షణలో వ్యక్తికి గాయాలు

మార్టూరు: మండల కేంద్రం మార్టూరులో బుధవారం సాయంత్రం జరిగిన ఘర్షణలో ఓ వ్యక్తి గాయపడగా ఇరు వర్గాలు పరస్పరం ఫిర్యాదు చేసుకున్నట్లు పోలీసులు బుధవారం తెలిపారు. స్థానిక బలరాం కాలనీ సమీపంలో పెంటేల బుల్లియ్య తమ ట్రాక్టర్‌ పార్కింగ్‌ విషయమై గత నెల రోజుల క్రితం అదే ప్రాంతానికి చెందిన పూనాటి కృష్ణ అనే వ్యక్తితో వివాదం జరిగింది. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం తన ట్రాక్టరు వద్దకు వెళుతున్న బుల్లియ్యతో కృష్ణ అతని కుమారుడికి తిరిగి వివాదం మొదలై ఘర్షణకు దారి తీసింది. బుల్లియ్యకు గాయాలు కావడంతో స్థానికులు అతనిని చిలుకలూరిపేట ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. మంగళవారం రాత్రి పోలీస్‌ స్టేషన్‌లో ఇరుపక్షాలు పరస్పరం ఫిర్యాదు చేసుకున్నాయి.



కాలువకు నీటిని విడుదల చేస్తున్న సమన్వకర్త పానెం చిన హనిమిరెడ్డి

సాగునీరు సద్వినియోగం చేసుకోండి



వైద్యశాలలో జ్యోతి హనుమంతరావు భార్యను పరామర్శిస్తున్న హనిమిరెడ్డి



హనిమిరెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ఉద్యోగులు

అద్దంకి: సాగరు నీరు లేని సమయంలో భవనాశి నుంచి విడుదల చేసి సాగు నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్‌ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. వేలమూరిపాడు, నర్రావారిపాలెం రైతుల వినతి మేరకు లో లెవెల్‌, హై లెవెల్‌ కాలువల్లో నాచు పూడిక తీత పనులను చౌదరి బాబు ఆధ్వర్యంలో చేయించారు. బుధవారం కాలువలకు నీటిని సమన్వయకర్త విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ రైతులు బాగు కోరే ప్రభుత్వం వైఎస్సార్‌ సీపీ ప్రభుత్వం అన్నారు. సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డికి కులమత, వర్గాలతో సంబంధం లేదన్నారు. తాను కూడా ఆయన బాటలో నడిచే వ్యక్తినేనని, రైతులు ఎవరైనా సరే వారికి నీరు అందించడమే లక్ష్యమని చెప్పారు. అందుకోసమే ఆడగ్గానే కాలువ బాగు చేయించి నీటిని విడుదల చేశామని వివరించారు. ఏఈ మధుబాబు, గోపాలపురం వైఎస్సార్‌ సీపీ నాయకుడు చౌదరిబాబు, పార్టీ మండల కన్వీనర్‌ గుజ్జుల జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు బ్రహ్మయ్య, మాజీ సర్పంచ్‌ ఎర్రిబోయిన వెంకటేశ్వర్లు, మోరసా సుబ్బారావు, పట్టణ పార్టీ నాయకుడు కాకాని రాధాకృష్ణమూర్తి, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే జగనన్న అజెండా

అద్దంకి రూరల్‌: అన్ని జెండాలు కూడబెట్టుకోవడమే ప్రతిపక్షాల అజెండా అయితే ప్రజా సంక్షేమమే జగనన్న అజెండా అని అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్‌ సీపీ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. బుధవారం రాత్రి పల్లెపల్లెకు చిన హనిమిరెడ్డి కార్యక్రమం మండలంలోని కొంగపాడులో నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ జగనన్న పాలనలో సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదన్నారు.

అద్దంకిలో వైఎస్సార్‌సీపీని గెలిపించుకుని జగనన్నకు బహుమతిగా అందించాలన్నారు. ముందుగా గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేశారు. మండల పార్టీ కన్వీనర్‌ గుజ్జుల జగన్‌మోహన్‌ రెడ్డి, స్థానిక నాయకులు ఎంపీపీ అవిశెన ప్రభాకరరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్సార్‌ సీపీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు. ధర్మవరం గ్రామానికి చెందిన యువకుడు వెంకట్రావుకు చెందిన బైక్‌ అద్దంకిలోని భవానిసెంటర్‌ లో ప్రమాదవశాత్తు కాలిబూడిదైన సంఘటన తెలుసుకున్న చిన హనిమిరెడ్డి బుధవారం ఆ యువకుడికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే ఒంగోలు వైద్యశాలలో అనారోగ్యంలో చికిత్స పొందుతున్న పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు భార్యను బుధవారం పార్టీ సమన్మయకర్త పానెం చిన హనిమిరెడ్డి ఒంగోలులో పరామర్శించారు.

హనిమిరెడ్డికి వినతి పత్రం

అద్దంకి రూరల్‌: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) ఉద్యోగులు బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్‌ సీపీ సమన్వయ కర్త పానెం చిన హనిమిరెడ్డిని కలిసి తమ సమస్యల వినతి పత్రాన్ని అందజేశారు. పేస్కేల్‌ అమలును ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. సమస్యలను సంబంధిత శాఖ తెలియజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ ఉద్యోగులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం



పట్టణంలో స్కూటీ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

చీరాల: వైఎస్సార్‌ ఆసరా వారోత్సవాల్లో భాగంగా బుధవారం చీరాల అర్బన్‌లో మహిళా పొదుపు సంఘాల సభ్యులు, ఆర్పీలు పట్టణంలో స్కూటీ ర్యాలీ నిర్వహించారు. గడియార స్తంభం సెంటర్‌ నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల్లో సాగింది. అనంతరం గడియార స్తంభం సెంటర్‌లోని వైఎస్సార్‌ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఏటా వైఎస్సార్‌ ఆసరా పథకం క్రింద నగదు జమ చేశారన్నారు. మున్సిపల్‌ వైస్‌ చైర్మన్‌ బొనిగల జైసన్‌బాబు, పార్టీ పట్టణ-1 అధ్యక్షుడు కోంద్రు బాబ్జి, పట్టణ-2 అధ్యక్షుడు గుంటూరు మాధవరావు, కో-ఆప్షన్‌ మెంబర్‌ షేక్‌ కబీర్‌, సీఎంఎం సుబ్రహ్మణ్యం, సీఓలు సీహెచ్‌ రావమ్మ, పి.జ్యోతి, శేషారత్నం, సునీత, అనిల్‌,ఆర్పీలు,మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం



అద్దంకి: క్రీడలను ప్రారంభిస్తున్న మున్సిపల్‌ చైర్మన్‌, పానెం హనిమిరెడ్డి

అద్దంకి రూరల్‌: క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్నిస్తాయని నియోజకవర్గ వైఎస్సార్‌ సీపీ ఇన్‌చార్జి పానెం హనిమిరెడ్డి సోదరుడు పానెం నరసింహారెడ్డి అన్నారు. బుధవారం అద్దంకిలోని కాకాని పాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని అద్దంకి మున్సిపల్‌ చైర్మన్‌ ఎస్తేరమ్మ, నరసింహారెడ్డి రిబ్బన్‌ కట్‌ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌ రెడ్డి ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో గ్రామాల్లో క్రీడాకారుల ప్రతిభ వెలుగులోకి వస్తుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలను ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎంపీడీవో దేవసేనకుమారి, ఎంఈవో సుధాకర్‌రావు, మున్సిపల్‌ కమిషనర్‌ శ్రీనివాసులు, వైస్‌ చైర్మన్‌ పద్మేష్‌, పార్టీ మండల, పార్టీ కన్వీనర్లు గుజ్జుల జగన్‌మోహన్‌ రెడ్డి, కాకాని రాధకృష్ణమూర్తి, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఉపాధి పనుల సంఖ్య పెంచాలి

చీరాల టౌన్‌: వలసలు నిర్మూలించి కూలీలందరికీ ఉపాధి కల్పించేందుకు కృషి చేయాలని ఎంపీడీవో నేతాజీ సూచించారు. బుధవారం మండల పరిషత్‌ కార్యాలయంలో సచివాలయాల అడ్మిన్లు, డిజిటల్‌ అసిస్టెంట్లతో కలిసి ఉపాధి పనులపై సమీక్షించారు. వలస వెళ్లకుండా చర్యలు తీసుకుని ప్రతి కూలీకి జాబ్‌కార్డు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. కార్యదర్శులు, ఏపీవో దాసు, ఫీల్డు అసిస్టెంట్లు, సచివాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌తో పర్యావరణానికి నష్టం



మాట్లాడుతున్న ఎంపీడీఓ రామాంజనేయులు

జె.పంగులూరు: ప్లాస్టిక్‌ వాడకం తగ్గించడం ద్వారా పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని ఐటీసీ బంగారు భవిష్యత్తు కో ఆర్డినేటర్‌ శ్రీనివారసరావు అన్నారు. పంగులూరు మండల పరిషత్‌ కార్యాలయంలో బుధవారం ఐటీసీ బంగారు భవిష్యత్తు, సర్ప్‌ సంస్థ ఆధ్వర్యంలో రసాయ వ్యర్థాలు తగ్గించుట, వ్యర్థాల ద్వారా ఎరువుల తయారీ విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యదర్శులు, ఇంజినీరింగ్‌ అసిస్టెంట్లు, సర్పంచ్‌లు, వలంటీర్లు, శానిటేషన్‌ కమిటీ సభ్యులు, క్లాప్‌ మిత్రాలు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధితోనే ఆర్థిక స్వాతంత్య్రం



అంబడిపూడిలో నాట్స్‌ ఆధ్వర్యంలో చిల్ల చెట్ల తొలగింపు

బల్లికురవ: గ్రామాల అభివృద్ధితోనే ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని నాట్స్‌ బాధ్యులు మాదాల సాంబశివ రావు, రాజేంద్ర అన్నారు. బుధవారం మండలంలోని అంబడిపూడి గ్రామంలోని చెరువు కట్టపై చిల్లచెట్ల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. మన గ్రామం మన బాధ్యతగా అభివృద్ధి పరుచుకుంటే గ్రామాలు ప్రగతి పథంలో పయనిస్తాయని వివరించారు.

గమ్యస్థానాలకు చేర్చడంలో డ్రైవర్లే కీలకం

చీరాల అర్బన్‌: ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో డ్రైవర్లు కీలకపాత్ర పోషిస్తారని ఆర్టీసీ చీరాల డిపో మేనేజర్‌ జె.శ్యామల అన్నారు. డ్రైవర్స్‌ డే సందర్భంగా బుధవారం చీరాల ఆర్టీసీ డిపోలో కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్రైవర్లు ఏకాగ్రతతో విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేస్తున్నారన్నారు. ఎటువంటి ప్రమాదాలు కాకుండా బస్సులో ఎక్కిన ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తున్నారన్నారు. అనంతరం పలు కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు, డ్రైవర్లకు పుష్పగుచ్ఛాలను అందించి అభినందనలు తెలిపారు.

క్యాంపస్‌ ఇంటర్వ్యూల్లో 33 మంది ఎంపిక

వేటపాలెం: సెయింట్‌ ఆన్స్‌ కాలేజీ ఆఫ్‌ ఫార్మసీలో హెటిరో డ్రగ్స్‌ కంపెనీ నిర్వహించిన క్యాంపస్‌ ఇంటర్వ్యూల్లో 33 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ వనమా రామ కృష్ణారావు, కరస్పాండెంట్‌ ఎస్‌ . లక్ష్మణరావు బుధవారం తెలిపారు. ఈ ఏడాది ఆఖరి సంవత్సరం చదువుతున్న బీ ఫార్మసి, బీటెక్‌ విద్యార్థులు 77 మంది ఇంటర్వ్యూలకు హాజరైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు రూ.3.02 లక్షలు వార్షిక వేతనం, ఇతర అలవెన్సులు లభిస్తాయని ప్రాంగణ ఎంపికల అధికారి ఎస్‌. పూర్ణ చంద్రరావు తెలిపారు. అక్రెడిటెన్స్‌ డైరెక్టర్‌ సి. సుబ్బారావు, అడ్మినిస్ట్రేషన్‌ మేనేజర్‌ ఆర్‌. రమణమూర్తి, అధ్యాపకులు అభినందించారు.

ప్రకృతి సేద్యం ప్రగతికి మార్గం

యద్దనపూడి: ప్రకృతి వ్యవసాయ విధానాలను సక్రమంగా అమలుచేస్తే రైతే రాజని రుజువు చేయవచ్చని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్‌ మేనేజర్‌ వాణిశ్రీ అన్నారు. బుధవారం మండలంలోని జాగర్లమూడి, పోలూరు, యద్దనపూడి, గన్నవరం, పూనూరు గ్రామాల్లో రైతులు సాగుచేస్తున్న శనగపంటను పరిశీలించారు. అడిషనల్‌ డీపీఎం మోహన్‌, మాస్టర్‌ ట్రైనర్‌ అప్పారావు, ఎల్‌టూలు వెంకటరత్నం, అనూష, కోటిబాబు, ఐసీఆర్పీలు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ ప్రకటనపై సీఎంకు కృతజ్ఞతలు

పర్చూరు (చినగంజాం): రాష్ట్రంలో మెగా డీఎస్సీ ప్రకటనపై సీఎం జగన్‌మోహనరెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ వైఎస్సార్‌ టీచర్స్‌ అసోసియేషన్‌ బాపట్ల జిల్లా అధ్యక్షుడు బొజ్జా సురేష్‌ బుధవారం పేర్కొన్నారు. బ్యాక్‌ లాగ్‌ పోస్టులు కూడా భర్తీ చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రధాన కార్యదర్శి దండమూడి శాంతారావు పాల్గొన్నారు.